# “సుందర”

[వి. వసంతా దేవి]

★

[స్త్రీగాని, పురుషుడుగాని ఏ సంఘటనైనా మరువగలరుకాని, ప్రథమ ప్రేమను మరువలేరు. ప్రేమ పుట్టుకపూర్వోత్తరం చెప్పాలంటే సాధ్యమయ్యేదికాదు. స్త్రీపురుషులు ఎప్పుడు ఈ ప్రపంచంలోకి దిగారో ఆనాడే వచ్చినవి, ప్రేమ, ద్వేషం ఈ రెండూనూ; ఒకరొకరిమధ్య ప్రేమ దానంతట అదే ఎలా కలుగుతుందో అలానే ద్వేషంకూడా. వీటికి ఒకపద్ధతి, క్రమా, సూత్రాలు ఏమీ లేవు. మానవ ప్రవృత్తే వీనిని నడుపుతుంది.]

★

ఆమె అందాలరాణి. దబ్బపండులాంటి శరీరం. ఎండవానలకు మోటుదేరి, పొంకంగా పెరిగిన అవయవసౌష్ఠవం—చూచేవాళ్లకు నోరూరించే, పదునారేళ్ల వితంతువు. మిసమిసలాడే యౌవ్వనం. ఆమె కళ్ళలోని అందం, పెదిమలలో ప్రేమ, నడకలోని వయ్యారం అందరిని ఆకర్షించి, ఆనందింపజేస్తుంది. ఆమెకుమాత్రము సంతోషము లేదు. ఒక్కొక్కరొక్కమాదిరిగా ఆమెను పొగడసాగేరు. కాని వారి పొగడ్తలామెకు రుచింపలేదు.

ఆ ఊరివెలుపల చింతచెట్టు, విశ్రాంతి స్థలం ఆటస్థలంకూడాను. ఆ ఊరిలో గొల్లపడుచులు, యువకులు మధ్యాహ్నంపూట ఆ చెట్టువద్దకొస్తారు. పెద్దవాళ్లు దున్నుటకు లేక కలుపుతీయుటకు, పొలాలకు పోతారు. ఆడవాళ్లు, వడ్లను ఎండలోపరచి, జొన్నలు, సజ్జలు, మొదలగు ధాన్యములు చావిట్లో బాగుచేసుకుంటూ జీవితమంతా గడిపేస్తారు. ఆ గొల్లలందరు చింతాచీకులేకుండా, ఆటపాటలతో ఆ చెట్టుక్రింద హాయిగా కాలం గడిపేస్తారు. ఇవేవిచేతగాని, గుంటలు పీనుకలమాదిరి గుంపులుగూడి, చెట్టుమీదకు రాళ్లు రువ్వుతూ, క్రిందపడిన చింతకాయల నేరుకొంటారు. అక్కడనున్న పచ్చికబయళ్ళలో, ఆవులు గేదెలు మేయుచుండును. ఆ సమీపంలో పెద్దకొండ గలదు, దానిమీద గుంపులు, గుంపులుగా గొర్రెలు తిరుగుచుండును. సాయంకాలానికల్లా వాటిని తోలుకొని యింటికి వెళ్లేవారు. అప్పుడప్పుడామె ఆకొండ దగ్గరకు పోతుండేది. దాని నానుకొని భర్త సమాధి కలదు. దాహంకోసం కొండలోయకు వెళ్లుట తప్పేదికాదు. చెట్టుక్రిందకొచ్చి గాలిలో కొన్ని అక్షరాలు వ్రాస్తూండేది. గొల్ల పడుచులామెకు పిచ్చిపట్టిందనేవాళ్లు. యువకులు ప్రియునికోసం తంత్రమనేవారు.

ఎలాగైతేనేం, ఈవిషయము ఆ వూరంతటా ప్రాకిపోయింది. క్రమంగా అందరు ఆమెను అనుమానింపసాగిరి. దేవునిదర్శనార్థమై గుడికెళ్లితే, ఆమెను చూచి, అందరు తొలగిపోవటమేకాక, వికటంగా నవ్వసాగిరి. ‘సుందరం సానిదయిపోయిందే’ అన్న మాటలువినవచ్చెను. ఒక్కక్షణమైనా ఆమె అక్కడ వుండలేకపోయింది. బరువైనహృదయంతో ఇంటికొచ్చింది. ఆమెలో అనేక సంఘర్షణలు వచ్చాయి. ఏనాడుచేసిన దుష్కృత్యఫలితమో, లేక ఏ భార్యాభర్తల నెడబాసిన, పాపఫలితమో అనిపించింది ఆమె హృదయము. ఈవిధం పరిణమిస్తుందని ఆమె తలచియుండలేదు. తనలాంటి స్త్రీలకైనను, జాలి కలుగలేదని వగచింది. ‘భర్తలేని జీవితం బ్రతికివుండి చచ్చినట్లేకదా’ అనుకొంటూ ఆ రాత్రంతా ఏడ్చింది. ఆమె ఒక దృఢనిశ్చయానికి రాలేకపోయింది. తెల్లవారకమునుపే, శాస్త్రులుగారింటికెళ్లింది. మరల పెండ్లిచేసుకొనుటకు అనుజ్ఞ కోరింది. “రెండవ పెండ్లికై శాస్త్రం ఒప్పుకోదు. సంఘం నిన్ను బహిష్కరిస్తుంది. నీ బ్రతుకు లోకంలో నగుబాటవుతుంద”ని చదవటం మొదలుపెట్టాడు.

ఆమె దారితెన్నులేక, భర్తసమాధి కడకు పరుగెత్తింది. ‘నాథా! నా బ్రతుకింతేనా! అని ఘోరున విలపించింది. కన్నీటిధారచే భర్తసమాధి అభిషేకమైనా, సమాధానం రాలేదు. దాహంకోసం లోయకెళ్లింది. దుఃఖము, ఆవేదనతో నిండియుండుటచే, దోసిడిలోపడ్డ కన్నీరైనా, గమనించలేకపోయింది. ప్రపంచమంతా ఒక్కసారి, సింహాళలో కనం జేసుకొంది. ప్రపంచంలో తన బ్రతుకావిధంగా క్షీణించిపోవడానికి దుఃఖించింది.

సిరి, సంపద, వైభవముతోనున్న శ్రీమంతుల, కామచర్యలలో నొకటి ఆమె పాటింపకూడదా! ప్రేమమయజీవితానికి కట్టుబడిన నూతనదంపతుల ఆనందాన్ని మరల గ్రహించకూడదా? పవిత్రమైన

భావాలతో కూడిన యున్న, మానవజాతిలో ఈమె బ్రతుకింత నీచమా? అనేక సమస్యలన్నిటిని పరిష్కరించే, మనుష్యత్వం ఈమెయందింత నిర్లక్ష్యమా!

ఆమెలోని ఆశాజ్యోతి ఏ విధముగా రేకెత్త గలదు. తన కేవిధమునుపయోగపడని సౌందర్యమును సృష్టించు ప్రకృతికి లేని విరక్తి ఈమె కేల గలిగినది!

*　　　*　　　*

ఇంతకి వితంతు సౌందర్యం ఎన్ని చిత్రాలైనా చేస్తుంది. నలువదియారు సంవత్సరాల సూరయ్య అటొచ్చాడు. అతని వైఖరిచూస్తే అసలు ఉద్దేశంతోనే ముస్తాబైనట్లున్నాడు.

కనబడకుండా అడ్డంకట్టినగుడ్డను, పైకొంగును తోసివేసి పైకి రాజూస్తున్న ఆమె నిండయిన వక్షోజాలు, దొండపండులాంటి పెదిమలు, ఆటకంలేని చోటు, పసందైన అవకాశం యివన్ని అతనిలోని కామాన్ని రెచ్చగొట్టాయి. హఠాత్తుగా వెళ్ళి ఆమెను కౌగలించుకొని......అనుకొన్నాడు వెంటనే భయమేసింది. అరుస్తుందేమో—ఆ దారినిపోతున్న ఎవరికైనా వినబడుతుందేమో! వినబడితే వూళ్లోవున్న గౌరవం కాస్త వూడుతుంది. తాను పొందబోయే సౌఖ్యాన్ని గమనించాడు. దాంట్లో తన భయము, నీటిబుగ్గలా పుట్టి మాయమైపోయింది. అప్పుడే కామోద్రేకం పైకొచ్చి అతని నరాల్లో వేడిరక్తం జివ్వుమంటూ, అతన్ని తొందరజేశాయి. ఆమె కొంగును తొలగించి, వెంటనే దగ్గరకులాక్కొని, తన బాహువుల్లో ఆమెను గాఢంగా కౌగలించు వీటి పొదుపులచే, శరీరాన్ని మయమరిచాడు. ఆమె గర్జనచేస్తుంది. ఆమె హృదయము భగభగమండింది. చేయునదేమియు లేక, 'రక్షించండి, రక్షించండి' అని కేకలు వేయడం మొదలెట్టింది. ఆమె కేకలు వినుటతోనే ఆ యువకుడు గబ్బుందిగి, రొచుకుంటూ తన చేతిలోనున్న కొరడాముడిపితో సూరయ్య తలమీద కొట్టాడు. సూరయ్య గిర్రున తలతిరిగి పడ్డాడు.

*　　　*　　　*

'నా అన్నవాళ్లు లేకపోవుటచేత నా ఈమూర్ఖుడు నన్నింతగా బాధించాడు' అని అతనితో చెప్పింది. 'నీకేమి ఫరవాలేదని' అభయమిచ్చాడు.

వారిద్దరిమధ్య, ప్రేమ గాఢంగా పెరిగింది. వాళ్లిద్దరు ఒక్కళ్ళనొకరు ఒక్కక్షణమైనా చూడకుండా ఉండలేకపోయేవారు. ఒకదినము సమాధి వద్దకు, మరొకదినము చింతచెట్టువద్దకు, ఇంకొకనాడు కొండమీదకు—ఇవేమిటవేమిటి వారికి కులాసాగాయున్న ప్రదేశములన్నిటికి వెళ్లేవారు. వారు అనుభవిస్తున్న సౌఖ్యం వర్ణించుట శక్యంకాదు—అటువంటి సౌఖ్యమనుభవిస్తున్నారు. ఇలా గ్గారోజులు గడిచాయి. కొన్ని నెలలుగడిచాయి. ఒకనాడు ఆ యువకుడు సుందరను పెండ్లివిషయమై బలవంతపరిచాడు. కాని ఆమె అతన్ని ఆ చింతచెట్టువద్దకు తీసికెళ్లి, అక్కడి అక్షరాలు చూపించింది. అదంతయు చూచి, యువకుడు నవ్వాడు. ఆమె దృఢనిశ్చయానికై నెలరోజులు గడువిచ్చాడు. తదుపరి తాను మరియొక స్త్రీని ప్రేమిస్తానన్నాడు...... రేపే ఆ యువకుడు వస్తాడు. ఇంతమట్టుకేమీ ఆమె ఆలోచించుకోలేదు. ఆ రాత్రి ఏడు గంటలకు శాస్త్రులు గారింటికి వెళ్లింది. మరల వివాహమాడుటకతడనుజ్ఞ ఇవ్వలేదు.

ప్రపంచమందలి ఏ వస్తువైనను శాశ్వతముగాముగా నుండజాలదు. దానిని స్వాధీనపరచుట కష్టసాధ్యముకావున, మనస్సు వ్యాకులమునొంది, స్వేచ్ఛకై ప్రయత్నించుచుండును. సాధారణమైన వాంఛలన్నియు క్రుంగిపోవుటచే, ఆలోచనమరింత తప్పుదారికి నడచుచు, వాటి ఫలితముల సారాంశము వల్ల జ్ఞానమును సంపాదించి, మన చట్టములను మార్పుచేసూర్చుతుంది.

అట్టి చంచలమైన, మనస్సుతో సుందర వ్యాకులమునొంది, అర్ధరాత్రి సమయమున నెమ్మదిగా ఇంటినుండి డొంకదారికి వెళ్లుచుండెను అప్పుడే దొంగలు, తమ పనులకై జాగ్రత్తపడుచుండిరి. ఆత్మద్రోహి తన తేజోవంతమైన శరీరాన్ని, కత్తికాహుతిచేయుచున్నాడు. ఊరంతయు నిశబ్దమైంది. పగలంతయు కంకళలాడు ఆ వూరు ఆ రాత్రంతయు నిద్రపోవుచుండెను. ఆమెకది ఉత్సాహము నేసూర్చింది. అంతలోనే మాయమయ్యెను. పాపం! మరునాడు ఆ యువకుడు ఆమెకొరకై సమాధికి, చింతచెట్టుదగ్గరకు వెళ్ళెను. కొండంతయు గాలించెను. ప్రయోజన మగుపడలేదు. తుదకు ఆ ప్రేమజీవులకు, యీ పాడుప్రపంచం స్థానమే లేకపోయింది.